నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక


# జైపూర్ అడవి ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం



**మంచిర్యాలజిల్లా నేటి ప్రభాతా సూర్య., జూలై 26:** చెన్నూర్ నుండి మంచిర్యాల కు ప్రయాణిస్తున్న కార్, జైపూర్ అడవి ప్రాంతంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటనలో గాయపడిన వారు ు ఒక మహిళ (వయస్సు సుమారు 50 సంవత్సరాలు) మరియు ఒక పురుషుడు (వయస్సు సుమారు 55 సంవత్సరాలు) మంచిర్యాల జిల్లా విద్యనగర్ కు చెందినవారని ప్రాథమిక సమాచారం. కారు అత్యంత వేగంగా ప్రయాణిస్తున్నదిగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారని సమాచారం. మరింత సమాచారం అందాల్సి ఉంది.

# కేశంపేట మండలంలో యూరియా లభ్యతపై అధికారులు హామీ

## ప్రతి రైతుకు ఐదు బస్తాలు : రైతులు ఆందోళన చెందవద్దు: వ్యవసాయ అధికారి శిరీష




**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 26):** కేశంపేట మండలంలోని రైతులకు యూరియా సరిపడా నిల్వ ఉందని, యూరియా కొరత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి శిరీష స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంతో పాటు కొత్తపేట, తొమ్మిదిరేకుల గ్రామాల్లో పిఏసిఎస్–కొత్తపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యూరియా పంపిణీ కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ గంద్ర జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే 75 మెట్రిక్ టన్నుల యూరియాను మండలానికి తెప్పించామని, త్వరలోనే మరో 75 మెట్రిక్ టన్నులు వస్తుందని రైతులు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, తెలిపారు. ప్రతి రైతుకు ఐదు బస్తాల మేరకు యూరియా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు క్రమబద్ధంగా రావాలే తప్ప ఆందోళన అవసరం లేదని, అందుబాటులో ఉన్న యూరియాను నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని ఆమె సూచించారు.

# 2వ వార్డ్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**మంచిర్యాల జిల్లా, జూలై 26 (నేటి ప్రభాతా సూర్య):** బెల్లంపల్లి పట్టణం 2వ వార్డులో వర్షాల కారణంగా రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. ఈ పరిస్థితిపై స్థానిక బస్తీ వాసులు చేసిన ఫిర్యాదుతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమేశ్ గారు శనివారం వార్డులో పర్యటించారు. ఆయనతో పాటు మున్సిపల్ సిబ్బంది కూడ చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణానికి అడ్డంగా ఉన్న కట్టడాలను తొలగించాలని సంబంధిత ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేశారు. త్వరలోనే శాశ్వతంగా డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, నివాసితులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.
ఇది స్థానికులకు ఊరట కలిగించే మంచి పరిణామంగా భావిస్తున్నారు.

# రహదారులు ఇలా... నడవాలా?

## గుండయ్యపల్లిలో రోడ్డుల దుస్థితి పట్ల ప్రజలు ఆవేదన



**మంచిర్యాల జిల్లా, జులై 26 (నేటి ప్రభాతా సూర్య):** చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని గుండయ్యపల్లిలో రహదారులు పూర్తిగా బురదమయమై ప్రయాణానికి అసాధ్యం కావడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడిన ప్రతిసారీ రహదారులు చెరువులా మారిపోతుండగా, చిన్న చిన్న వాహనాలే కాదు, పాదయాత్ర కూడా కష్టంగా మారింది.
గ్రామస్తుల చెబుతూనే ఉన్నారు "ఎన్నోసార్లు గ్రామ కార్యదర్శికి మోరం పోయాలని వినతి చేసినా, ఇప్పటికీ ఏ చర్యలు తీసుకోలేదు. పిల్లలు పాఠశాలలకు వెళ్లలేరు, అత్యవసర సేవలకు రాకపోకలు జరగడం లేదు." వెంటనే స్పందించి సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు రహదారి మరమ్మతులు చేపట్టి స్థానిక ప్రజలకు భద్రమైన రాకపోకల అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

## కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి





**షాద్ నగర్ నేటి ప్రభాతసూర్యజోన్ఇంచార్జ్ (జూలై26) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని శ్రీ కాకతీయ హైస్కూల్ స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి అధ్యర్యంలో వారం రోజులుగా సాగుతున్న ఎన్నికల హడావిడి ఈ రోజు తో ముగిసింది. స్కూల్ పీపుల్ లీడర్ (%జూా%), క్లాస్ పీపుల్ లీడర్ (%జూా% )కొరకు జరిగిన ఈ ఎన్నికల్లో స్కూల్ పీపుల్ లీడర్ 1 గా ఎస్. భవాని, స్కూల్ పీపుల్ లీడర్ 2 గా సాయి పునీత్ ఎన్నికయ్యారు. ఇంకా %జూా% 1 గా సినోహ, లోహిత్, విశాల్, విగ్నేష్, కార్తీక్, సాయి చరణ్, పి. చరణ్ అలాగే %జూా% 2గా నిహారిక, మరియం, గౌరవ్, అన్విద్ వైష్ణవ్, తపశ్రీ, శ్రీ లక్ష్మి ఎన్నికయ్యారు. సాధారణ ఎన్నికల మాదిరిగా సాగిన ఈ ఎలక్షన్స్ లో నామినేషన్ ప్రక్రియ, ప్రచారం,ఓటు హక్కు ను ప్రతి విద్యార్థి వినియోగించుకున్నారు. దీనికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్కూల్ దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని సమాజం పట్ల వారికి భాధ్యత, అవగాహనా కలిగి ఉండాలనే ఉదేశ్యంతో ఈ ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమని స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను కొనియాడారు..

# టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మెడికల్ క్యాంప్



## మందమర్రి మండలం మేడారం సబ్ సెంటర్‌లో క్యాంప్ నిర్వహణ

**మందమర్రి,నేటి ప్రభాతా సూర్య. జూలై 26:** మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేడారం సబ్‌సెంటర్‌లో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. రాపాక రమేష్ పాల్గొని రోగులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, రెండు వారాలకు పైగా దగ్గు వంటి లక్షణాలు ఉంటే, అది క్షయవ్యాధి కావచ్చుని అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా తెమడ పరీక్షల ద్వారా నిర్ధారణ జరుగుతోందని, నిర్ధారణ అయిన వారికి పూర్తిస్థాయిలో ఉచిత చికిత్సతో పాటు ప్రతినెల ₹1,000 పోషణ భత్యం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలలో భాగంగా అవసరమైన వారిని మంచిర్యాల ఏరియా ఆసుపత్రికి 102 అంబులెన్స్ ద్వారా తీసుకెళ్లి ఎక్స్‌రే లాంటి పరీక్షలు చేయించడంతో పాటు తిరిగి క్యాంపుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలనీ, మద్యం, పొగాకు దూరంగా ఉండాలని సూచించారు. క్యాంప్‌ను ఎంపిడిఓ రాజేశ్వర్ గారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్హెచ్‌పిలు డా. విష్ణుతేజ, భవానీ, అభిజ్ఞ, ఎన్‌విఎచ్‌సిపి జిల్లా ఇంచార్జ్ మధుబాబు, సూపర్వైజర్ విజయ, టిబిసూపర్వైజర్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ మధుసూదన్, ఏఎన్ఎంలు సంధ్యారాణి, యూ. పద్మ, కవిత, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, అలేఖ్య, రేష్మ, ఆర్బీఎస్కె సిబ్బంది డా. పద్మశ్రీ, అజయ్ పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలు శంకరమ్మ, పద్మ, దేవిక, శారద, రాధిక తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదం.. తండ్రీ కూతుళ్ల విషాద మరణం

## పలువురు నాయకులు దిగ్భ్రాంతి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ అల్వాల దర్శన్ గౌడ్ (జులై 26):**
షాద్ నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం రెండు అమూల్యమైన ప్రాణాలను కబళించింది. ఈ సంఘటన షాద్‌నగర్ ప్రజలను తీవ్రంగా కలచివేసింది. పట్టణంలోని శ్రీనివాస కాలనీలో నివసిస్తున్న మచ్చేందర్ (48), రియల్ ఎస్టేట్ వ్యాపారిగా జీవనం సాగించేవాడు. స్వస్థలం పెద్ద షాపూర్ కాగా, వృత్తిరీత్యా ప్రస్తుతం షాద్ నగర్‌లో స్థిరపడినట్టు తెలుస్తోంది. అతనికి ఒక కూతురు మైత్రి ఉండగా, ఆమె వర్ధమాన్ ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ విద్యార్థిని.
శనివారం ఉదయం కూతురిని బస్సు కోసం బస్ స్టాండ్‌కి తీసుకెళ్లడానికి తన బైక్‌పై తీసుకెళ్తుండగా, చౌరస్తా వద్ద అతివేగంగా వచ్చిన ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. తండ్రి కూతురుతో సహా లారీ చక్రాల కిందపడి, సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. క్షణాల్లో ప్రాణాలు పోవడం చూసిన చుట్టుపక్కలవారు కన్నీరు ఆపలేకపోయారు.
ఈ విషాదకర ఘటనతో మచ్చేందర్ కుటుంబం శోక సంద్రంలో మునిగిపోయింది. కూతురి భవిష్యత్తును ముద్దుగా ఊహించుకుంటూ సాగిన తండ్రి తలంపులు ఇలా ఒక్కసారిగా అంతమవుతాయని ఎవ్వరూ ఊహించ లేదు.
ఈ ఘటనపై పలువురు స్థానికులు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, కేశంపేట్ మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, చేవెళ్ల నరసింహులు, కొంకళ్ళ చెన్నయ్య, గడ్డం శ్రీనివాస్ యాదవ్, జి. అభినవ్, గంట్లవెల్లి సుమన్, గణేష్ గౌడ్, చీపిరి శివరాములు, మేగ్య నాయక్, గుండె రాణి, అద్వకేట్ గుండుబాయి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ పసుల ప్రశాంత్, నందిగామ వెంకటేష్, అనిల్ కుమార్ గౌడ్, అఖిలభారత యాదవ సంఘం నాయకుడు రఘునాథ్ యాదవ్, సదర్ అధ్యక్షుడు యన్.యాదగిరి యాదవ్, దాకం మనీష్, నీరటి వాసు, తులసీరామ్ రాథోడ్, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# విద్యార్థులతో కలసి అల్పాహారం.. బాలికల అభ్యున్నతే లక్ష్యం

## కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా, జూలై 26 (నేటి ప్రభాత సూర్య):** ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో నాణ్యమైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం ఉదయం మంచిర్యాల పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారితో కలిసి అల్పాహారం చేశారు. మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలనీ, ఆహార నాణ్యతపై నిరంతరంగా నిఘా పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాస్టల్ విద్యార్థుల కోసం మరింత మెరుగైన వసతులు, శుభ్రత కల్పించాలని సూచించారు. కలెక్టర్ వ్యక్తిగతంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం, వారికి ధైర్యం నింపుతూ ప్రోత్సహించడం విద్యార్థుల్లో ఆనందాన్ని కలిగించింది. అధికారులు, సిబ్బంది, విద్యార్థులు కలెక్టరేతర పద్ధతిని ప్రశంసించారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు స్వాగతం పలికిన విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 26):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు మరియు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వెళ్తున్న సందర్భంగా తిమ్మాపూర్ చౌరస్తాలో స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితోపాటు బిజెపి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానసిక స్థితి బాగోలేక బాలిక ఆత్మహత్య

**మంచిర్యాల జిల్లా, జూలై 26 (నేటి ప్రభాతా సూర్య):**




తాండూరు మండలం నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బెజ్జల గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. మానసిక స్థితి బాగోలేక ఆత్రం వెంకటలక్ష్మి (వయసు 16) అనే బాలిక శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.
ఈ ఘటనపై మాదారం ఎస్‌ఐ సౌజన్య స్పందిస్తూ, సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# భారీ వర్షాలకు ఉప్పొంగిన ప్రాణహిత - నాటు పడవలు నిలిపివేత



**మంచిర్యాల జిల్లా, జూలై 26 (నేటి ప్రభాతా సూర్య):** తెలంగాణతో పాటు మహారాష్ట్రలో ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో వేమనపల్లి మండలంలో ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల నదిలో నీటి మట్టం భారీగా పెరిగింది.
సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు నాటు పడవల ద్వారా మహారాష్ట్రకు రాకపోకలు కొనసాగిస్తున్న పరిస్థితి ఉండగా, వరద ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు వాటిని తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అప్పు తిరిగి అడిగినందుకు కత్తితో దాడి



**మంచిర్యాల జిల్లా , జులై 26 (నేటి ప్రభాతా సూర్య):** కాసిపేట్ మండలం కోమటిచేను గ్రామంలో అప్పు తిరిగి అడిగిన విషయంలో ఘర్షణ తలెత్తి, కత్తితో దాడికి దారితీసింది. స్థానిక సమాచారం ప్రకారం, రామటెంకి శివరాం అనే వ్యక్తి గతంలో జాడి రవికి డబ్బులు అప్పుగా ఇచ్చాడు. అయితే, రవి వసూలు చేసుకున్న అప్పును సంవత్సరాలుగా తిరిగి చెల్లించలేదు. ఈ నేపథ్యంలో శివరాం, రవికి చెందిన బైక్‌ను తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో కోపోద్రిక్తుడైన జాడి రవి, శనివారం రోజు శివరాంపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనపై స్పందించిన ఎస్‌ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ు ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- బిజెపి ఎన్నికల ఇన్చార్జ్ ప్రబారి పాపారావు
- జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 26):**
రంగారెడ్డి జిల్లా, యాచారం మండలంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ ప్రబారి పాపారావు అన్నారు. శనివారం అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనను నమ్మలేకపోతున్నారని ఆయన విమర్శించారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా లేదా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పరిపాలన తప్పిదం వల్లే బిఆర్ యస్ పార్టీ ఉనికి లేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తనే ప్రజలు గుర్తిస్తారని ఆయన గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ అందల శ్రీరాములు, బోసు పల్లి ప్రతాప్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య, మేకల యాదగిరి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య, పగడాల శ్రీశైలం, మాజీ మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండ మధుకర్ రెడ్డి, అంబోజి జగదీష్ యాదవ్, రాయి కంటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేదం పాఠశాలలో ఎన్నికలు సందడి..





**కరీంనగర్ - నేటి ప్రభాత సూర్య:**
స్థానిక రాంనగరంలోని వేదం ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికలు చాలా ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వేదం ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఈ ఎన్నికలు నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ఎన్నికలలో పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కమిటీ, యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి వాటికి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఈ నమూనా ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికలలో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రజాస్వామ్యం పైన అవగాహన తీసుకురావడం కోసం, ఎన్నికల నిర్వహణలో ఉపయోగించే బ్యాలెట్ పత్రము, బ్యాలెట్ బాక్స్ లు, సిరా మరకలు ఎన్నికలలో ఉపయోగించే స్వస్తిక్ గుర్తు గురించి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని,విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఎడమచేతి చూపుడు వేలికి సిరా మరక పెట్టుకుని బ్యాలెట్ పత్రంలో స్వస్తిక్ గుర్తుతో ఓటు వేసి బ్యాలెట్ బాక్స్ లో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి

**మంచిర్యాల, జూలై 26 (నేటి ప్రభాత సూర్య):**
బైపాస్ రోడ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, బీసీలకు శాసనసభలలో 50% రిజర్వేషన్ కల్పించాలంటూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపె ట్టాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 పార్టీల్లో 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలుపుతున్నాయని, దేశంలోని తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలు ఇప్పటికే ఈ మేరకు తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాయన్నారు. అయినా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన 78 సం వత్సరాలు గడుస్తున్నా బీసీలకు రాజకీయ అధికారంలో సరైన ప్రాతి నిధ్యం దక్కకపోవడాన్ని వారు బాధాకరంగా అభివర్ణిం చారు. 60 శాతం జనాభా ఉన్న బీసీలు, 10 శాతం మాత్రమే ఉన్న అగ్రకులాల చేతుల్లో దేశ పాలన ఉండటం అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు."ప్రజాస్వామ్యంలో ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా" అనే రాజ్యాంగ సూత్రాన్ని గుర్తు చేస్తూ, బీసీలకు రిజర్వేషన్ కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందన్నారు. బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజ ర్వేషన్లు కల్పించకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు కర్రె లచ్చన్న, రాష్ట్ర నాయకులు గజెలి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి శాఖపురి భీమ్సేన్, నాయకులు అంకం సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే మస్క్ నరసింహ సేవలు మరువలేనివి

- బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అంకనీ ఈశ్వర్
- ప్రజల గుండెల్లో గుర్తింపు పొందిన నాయకుడు
- చింతుల్లలో ఐదవ వర్ధంతి వేడుకలు



**యాచారం నేటి ప్రభాత సూర్య (జులై 26):**
ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్క్ నరసింహ సేవలు మర్చిపోలేని వి అని బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు అంకని ఈశ్వర్ అన్నారు. శనివారం మండల పరిధిలో ఆయన స్వహగృహం చింతుల్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఐదవ వర్ధంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. ఆయన రాజకీయాలలో క్రియాశీలకంగా పోషించారు. కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో సిద్ధాంతంగా ఎంతోమంది కార్యకర్తలను తయారు చేసిన నాయకుడు మస్క్ కు దక్కిందని అన్నారు. ప్రజలను, పార్టీ కార్యకర్తలను ప్రేమగా, ఆప్యాయతగా, పల కరించేవాడు, ఏ కార్యకర్తకైన ఆపదలో ఉంటే వెంటనే స్పం దించి ఆదుకునేవాడు. అలాంటి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రస్తుతం ఇలాంటి నాయకులు ఉండాలని కోరారు. ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీలు ఉండాలని , గతంలో మస్కు వెంట ఎన్నో ఉద్యమాలలో పాల్గొని పేద ప్రజలను ఆదుకున్న చరిత్రను ఈశ్వర్ గుర్తు చేశారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన ఉద్యమాలను, మాపై చూపించిన ప్రేమను, జ్ఞాపకాలను మరవలేక పోతున్నామని ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలలో మస్క్ నరసింహ లాగా జన్మించాలని, మనస్ఫూర్తిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మస్క్ చరణ్, మేడ్చల్ హరిప్రసాద్, నేషనల్ క్రిస్టియన్ బేబీ చైర్మన్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై షాద్‌నగర్, స్టేషన్లలో కేసులు నమోదు




- కేశంపేట పోలీస్ లకు ఫిర్యాదు చేసిన నాయకులు
- ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలపై ఎఫ్ఐఆర్
- కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ గిరిజన నేత డిమాండ్..

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 26):**
హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రకటనల నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. కాంగ్రెస్ గిరిజన నేత, రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నెంబర్ 748/2025 కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో భారతీయ న్యాయ వ్యవస్థలో కొత్తగా అమల్లోకి వచ్చిన భారత న్యాయ సంకేతాల సంహిత (%దీచీూ%) లోని సెక్షన్లు 352, 353 (2), 356 (2) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.
పిర్యాదులో, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి %-% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తూ, ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు చేసిన విషయాన్ని ముఖ్యంగా ప్రస్తావించారు.
ఆయన తన భార్య ఫోన్ ట్యాపింగ్ చేయబడిందన్న ఆరోపణలను కూడా బేసిల్లెస్ గా (నిరాధారంగా) చెప్పారని తెలిపారు. ఈ చర్యలు ప్రజల్లో అసంతృప్తిని, ఉద్రిక్తతను పెంచేలా ఉన్నాయని పేర్కొన్నారు.
పి. రఘు మీడియాతో మాట్లాడుతూ, "ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు శాంతికి విఘాతం కలిగించేలా ఉన్నాయి. అలాంటి వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలి," అని డిమాండ్ చేశారు. అలాగే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు.

కేశంపేట్ మండలం పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు %-% ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్


FIRST INFORMATION REPORT
Occupation: Politicians
Address: House No 23-20/1, Advocate Colony, Farooqnagar; Area/Mandal: Farooq Nagar; Street/Village: Shadnagar
City/District: RANGA REDDY; State: TELANGANA; PIN: 509216
Serial No.: 1
Name: Padi Kaushik Reddy

కేశంపేట పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శనివారం ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన అసత్య ఆరోపణలు, అవమానకర వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.
ఫిర్యాదులో, "రాష్ట్ర ముఖ్యమంత్రిపై "హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేస్తూ, తన భార్య ఫోన్ కూడ ఫోన్ ట్రైపింగ్ చేశారని ఆరోపణలు చేయడం ఇవి చట్టానికి వ్యతిరేకంగా ప్రజల్లో గందరగోళం సృష్టించేలా ఉన్నాయి" అని పేర్కొన్నారు.
ఫిర్యాదుదారుల్లో బిసా కరుణాకర్ రెడ్డి, అనసూయమ్మ, నాగేష్, శ్రీకాంత్ రెడ్డి, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ

అవకతవకలకు తావులేదంటూ అధికారుల హెచ్చరిక



**మంచిర్యాల జిల్లా, జూలై 26 (నేటి ప్రభాతా సూర్య):**
బెల్లంపల్లి పట్టణంలోని ఎరువుల దుకాణాలు, గోదాములపై శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎమ్మార్వో కృష్ణ, సీఐ శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ అధికారి డా. సుద్దాల ప్రేమ్ కుమార్ తదితరులు టాస్క్ ఫోర్స్ బృందంతో కలిసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు యూరియా నిల్వలు, విక్రయాలు, బిల్ జాబి తాలను సమీక్షించారు. వ్యవసాయేతర పనులకు ఎరువులు తరలింపు, రైతులు కానివారికి విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. యూరియా వినియోగంలో ఏవైనా పక్కదారి పర్చినట్లు గుర్తించినా సంబంధిత డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిల్వలు చేయడం, మోతాదుకు మించిన ధరలకు విక్రయించడం వంటి అక్రమాలు వెలుగు చూస్తే సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎరువుల సరఫరా సరైన విధంగా సాగాలన్నారు.

# వైద్య అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

డి ఎం హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్.



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(జులై 26)**
గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు, ఏఎన్ఎంలు, పీహెచ్సీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని నల్లగొండ జిల్లా డి ఎం హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్ పెర్కొన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని వీటి నగర్ గొడకొండ్ల,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఒపీ, ఫార్మసీ, ల్యాబ్ రిజిస్టర్లు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల లభ్యతను పరిశీలించారు. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా కోసం అందుబాటులో ఉన్న ఆర్ డి టి కిట్ల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలోని ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో వర్షపు నీరు మురుగునీరు నిలవకుండా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఎప్పటికప్పుడు సమావేశాన్ని ఏర్పాటు పారిశుధ్య నిర్మూలన కోసం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు మురుగునీరు నిలువ ఉన్నట్లయితే బ్లీచింగ్ పౌడర్ వెంటనే వెదజల్లాలన్నారు. అదేవిధంగా నీటీ కుళాయిల వద్ద మురుగు నీరు చేరకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రతిరోజు ఏ ఏ గ్రామాల్లో ప్రజలకు ఏ వ్యాధులు సోకుతున్నాయో వెంటనే స్థానిక వైద్యాధికారికి, లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం ఇచ్చినట్లయితే కాటిన చర్యలు తీసుకోబడతాయి అన్నారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ కూడా ఎప్పుడు ఏ గ్రామాన్ని సందర్శిస్తారో కూడా తెలియదని అందుకు మీరే బాధ్యత వహించాలన్నారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీటి నగర్ గొడకొండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వంశీకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు

- ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ..
- ఇంద్రమ్మ ఇండ్లకు ఉచితంగా ఇస్తా..
- తుర్కయంజాల్ మున్సిపాలిటీ రోడ్ల అభివృద్ధికి రూ..100 కోట్ల నిధులు కేటాయింపు..

**రంగా రెడ్డి -నేటి ప్రభాత సూర్య:**
అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. శనివారం పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ లోని తార కన్వెన్షన్ హాలులో అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధికి సంబంధించి రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల, మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి లతో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేడు 10 వేల 50 మంది కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 27 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డులకు మంచి డిమాండ్ ఉందని, కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నందున రేషన్ కార్డులకు ప్రస్తుతం చాలా ప్రాధాన్యత ఉన్నదని ఆయన అన్నారు.
అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమానంగా నిరుపేదలు కూడా సన్న బియ్యంతో కూడిన భోజనం




చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, ఐకేపీ, మెప్మా ద్వారా లక్ష రూపాయల వరకు రుణాలు కూడా అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధన తోపాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోకి రోడ్ల అభివృద్ధికి వంద కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధి రోడ్ల అభివృద్ధికి 25 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.
కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ, మండలాల వారీగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 14,572 కొత్త రేషన్ కార్డులతో పాటు 1 లక్షా 51 వేల మంది కొత్త సభ్యుల పేర్లను రేషన్ జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న వారందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. దీంతో రేషన్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఫలితంగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని వెల్లడించిన కలెక్టర్, అర్హులైన వారు ఇంకనూ మిగిలి ఉంటే ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని, అదే సమయంలో అనర్హులకు కార్డులు రాకుండా పకడ్బందీగా వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా, ఇందిరమ్మ ఇళు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయా దశలను అనుసరిస్తూ వెంట వెంటనే బిల్లులను వారి ఖాతాలలో జమ చేస్తున్నామని, ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా, లక్ష రూపాయల రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు.
ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు
దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సన్న బియ్యం అందజేస్తున్న ఘనత మనదే అని ఆయన అన్నారు.
స్థానిక శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఇంకా మూడు మండలాలు, మూడు మునిసిపాలిటీ పరిధిలో మిగిలి ఉన్న రేషన్ కార్డుల పంపిణీ రానున్న వారంలోపు అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో రోడ్ల అభివృద్ధి ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి పారిజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం గోపికృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

